

ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

## బాధిత కుటుంబానికి నన్నపునేని పరామర్శ

కరీమాబాద్, డిసెంబర్ 16: మాజీ కార్పొరేటర్ కొంతం తార తల్లి ఇటీవల మరణించగా, శనివారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కర్ర కుమార్, సురేశ్, బజ్జూరి రవి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్వప్న

## పెద్ది దంపతుల పరామర్శ

నర్సంపేట, డిసెంబర్ 16: పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వడ్నాల వంశీకృష్ణ మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న దంపతులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను వారు ఓదార్చి ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకుడు రాయిడి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

### 'విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలి'

నర్సంపేట, డిసెంబర్ 16: విద్యార్థి దశ నుంచే హక్కులపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ మోహన్‌రావు అన్నా రు. పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్టులో స్వయంకృషి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మానవ హక్కులపై అవగాహన కల్పించారు.

### వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

నెక్కొండ, డిసెంబర్ 16: మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త దుబ్బ నాగరాజు-పార్వతి కుమార్తె స్మిలిత-నితిన్ వివాహానికి బీఆర్ఎస్ నాయకులు శనివారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు కొయ్యాడి శ్రీనివాస్, బొడ్డుపెల్లి రాజు, మహ్మద్ అమీర్, శ్రీనాథ్ ఉన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పరకాల, డిసెంబర్ 16: మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ సూచించారు. వార్డు పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల(సక్సెస్) పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

### ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలి

కాశీబుగ్గ, డిసెంబర్ 16: ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అన్నారు. ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం జరిగిన పడిపూజలో వారు పాల్గొని అభిషేకం చేశారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో కూచన ఏకాంబ్రం, తోట బాలరాజు, కురాకుల శేఖర్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Gandu Narayana, S/o: Srihari, Age: 51 years, Occ: Business, R/o: H.No. 2-9-21/1, Vikas Nagar, N.G.O's colony, Warangal city and dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 3 (Three days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that vacant land to an extent of 555.00 Square yards its equivalent to an extent of 464.03 Square meters, out of Survey number 823 (New), devoid of any structure thereon, within the boundaries bounded on:
East: 30' wide Road
West: Land of T. Ratnam
North: Land of Manohar Rao
South: Vacant land plot of vendor sold to E. Sattaiah
Is situated Waddepally village Hanamakonda mandal and dist
Date: 16-12-2023
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

# నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

### అదనపు కలెక్టర్ మహేందర్‌జీ



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌జీ

హనుమకొండ, డిసెంబర్ 16: కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడంతోపాటు కొత్త లబ్ధిదారుల గుర్తింపులో భాగంగా అవగాహన కోసం ఆదివారం నుంచి జనవరి 26 వరకు జిల్లావ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ తెలిపారు. యాత్ర నిర్వహణపై శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కాగా, యాత్ర అమలు తీరుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ హీనా ఉస్మాన్ శనివారం కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ జిల్లాకు కేటాయించిన మూడు ప్రచార రథాలను పరిశీలించారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

గీసుగొండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలి రాజు అన్నారు. గంగదేవిపల్లిలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఢిల్లీ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, గ్రామస్తులు వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రసంగాన్ని తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనె మల్లారెడ్డి, వరంగల్ సమాచార క్షేత్రస్థాయి అధికారి శ్రీధర్, నెహ్రూ యువకేంద్ర అధికారి అన్వేశ్ పాల్గొన్నారు.

# దేశంలో కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయి: బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

కరీమాబాద్, డిసెంబర్ 16: దేశంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయారని బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు అన్నారు. శనివారం ఉర్సు బైపాస్ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో నియోజకవర్గ నాయకుడు కుసుమ సతీశ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. దేశంలో త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు గెలుచుకుంటుందని మురళీధర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర్‌రావు, మార్తినేని ధర్మారావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ కాళీప్రసాద్, కుసుమ సతీశ్, వంగాల సమ్మిరెడ్డి, సముద్రాల పరమేశ్వర్, ఎడ్ల అశోక్‌రెడ్డి, సాంబరాజు చందర్, చాడ శ్రీనివాసరెడ్డి, మంద ఎల్లయ్య పాల్గొన్నారు.

### హెచ్‌ఎంకు ఘనంగా వీడ్కోలు

పర్వతగిరి, డిసెంబర్ 16: మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపురం చంద్రమౌళి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శనివారం ఆయనకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి హాజరై మాట్లాడుతూ చంద్రమౌళి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించారన్నారు. కార్యక్రమంలో పర్వతగిరి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు కందగట్ల రమేశ్, నాగేశ్వర్‌రావు, చింతనెక్కొండ పీఎస్ టీచర్ చంద్రశేఖర్, పెద్దతండా పాఠశాల హెచ్‌ఎం వేణు, ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, జయరాజ్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర పాల్గొన్నారు.

### రంగనాథస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ఏర్పాటు

కాశీబుగ్గ, డిసెంబర్ 16: కాశీబుగ్గలోని రంగనాథస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గోపురం దాత గోసికొండ సుధాకర్-శకుంతల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన ఆలయ కమిటీ

కాశీబుగ్గ, డిసెంబర్ 16: రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌ను శ్రీసీతారామాంజనేయ అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అలాగే, ఆలయంలో అయ్యప్పస్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆహ్వానించారు. అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్‌కుమార్, దాసరి రాజేశ్, కూచన రవీందర్, పాలకొజు రవీందర్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ

### ప్రమాదాల నివారణపై వినతి

పోచమ్మమైదాన్, డిసెంబర్ 16: వరంగల్ 41వ డివిజన్ శంభునిపేటలోని నాగమయ్య ఆర్చి ఎదురుగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మట్టెవాడ ట్రాఫిక్ పోలీసులకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆర్చి ఎదురుగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

### ఘనంగా రుక్మిణీ కల్యాణం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 16: మట్టెవాడలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణీ కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయిత నాగేందర్‌నాథ్-ప్రతిభ దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

న్యూశాయంపేట, డిసెంబర్ 16: వరంగల్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో శ్రీరాజరాజేశ్వర ఆటో యూనియన్ సభ్యుడు మాచర్ల రవితేజ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో శనివారం రూ. 30 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు బోళ్ల సునీల్, కోశాధికారి రాసమల్ల సురేశ్, సభ్యులు యాదగిరి, లక్ష్మణ్, పున్నంచందర్, జనార్దన్, నర్సింగం పాల్గొన్నారు.

### కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ పూజలు

కాజీపేట, డిసెంబర్ 16: పట్టణంలోని 62వ డివిజన్ సోమిడిలో సోమేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం సీతాలమ్మ సమేత మడేలయ్య, సహిత ఈరమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ పూజలు ఘనంగా జరిగాయి. అయినవోలు వెంకటేశ్వరశర్మ పర్యవేక్షణలో రాధాకృష్ణశర్మ నేతృత్వంలో పూజలు, హోమం నిర్వహించారు.

### సఖీ సేవలను వినియోగించుకోవాలి

కాజీపేట, డిసెంబర్ 16: ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు సఖీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల సూచించారు. కాజీపేటలో శనివారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

### విద్యుదాఘాతంతో యువకుడి మృతి



వినయ్ (ఫైల్)

నడికూడ, డిసెంబర్ 16: తమ పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రామకృష్ణపూర్‌లో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణమూర్తికి కుమారుడు వినయ్(17), కుమార్తె ఉన్నారు. వ్యవసాయ పనుల్లో భాగంగా వినయ్ తమ వరి పొలాన్ని ట్రాక్టర్‌తో నాటుకు సిద్ధం చేస్తున్నాడు. ఈ క్రమంలో తెగిన విద్యుత్ తీగ ట్రాక్టర్‌కు తాకడంతో వినయ్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామంలో అందరితో చలాకీగా ఉండే వినయ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

హసన్‌పర్తి, డిసెంబర్ 16: తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఓ ప్రేమజంట శనివారం పోలీసులను ఆశ్రయించింది. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బైరి పున్నం(26) జనగాని సంధ్య(20) చెల్పూరులో ప్రేమ వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించినట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు.

### ఆరుగురిపై కేసు నమోదు

హసన్‌పర్తి, డిసెంబర్ 16: డీసీఎం వాహనంలో అక్రమంగా బర్రెలను తరలిస్తున్న వారిని టాస్క్‌ఫోర్స్, హసన్‌పర్తి పోలీసులు పట్టుకున్నారు. కొమ్మాల అంగడి నుంచి జహీరాబాద్‌కు డీసీఎంలో 17 బర్రెలను అక్రమంగా తరలిస్తుండగా, శనివారం రాత్రి హసన్‌పర్తి నల్లగట్టుగుట్ట వద్ద పట్టుకున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

**WANTED**

❖ Single Donor Platelet (SDP) టెక్నీషియన్ (పోస్ట్ - 1)
1) DMLT లేదా ఆపై చదువులలో ఉత్తీర్ణులై ఉండవలెను.
2) SDP మిషన్ పై పని చేసిన అనుభవము కలవారై ఉండవలెను.
3) SDP మిషన్ పై (1) ఒక సంవత్సరం పని చేసిన అనుభవము ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.
8367356765
8367056765
చివరి తేది: 25-12-2023 సాయంత్రం : 5 గంటల లోపు సంప్రదించగలరు.
చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు
**INDIAN RED CROSS SOCIETY**
HANUMAKONDA District. # 2-7-941, Opp: Collectorate, Subedari, HNK.
ఈ అడ్రస్‌కు అప్లికేషన్స్ పంపగలరు. Email: ircshnk@gmail.com & ircshnk@yahoo.com

APGVB **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
**మడికొండ శాఖ, హనుమకొండ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్.**

**స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, మడికొండ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీమతి ఆషాడపు కాంతమ్మ, భర్త: గట్టయ్య,** R/o. ఇం.నం. 23-6-30/1, సుభాష్ వీధి, న్యూ శాయంపేట్, హనుమకొండ (వరంగల్ అర్బన్), వరంగల్ జిల్లా వారికి **06-10-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **06-10-2023** నాటికి **రూ. 4,82,957.55ps/- (నాలుగు లక్షల ఎనభై రెండువేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** మరియు **07-10-2023 నుండి** కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **12 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **06-10-2023** నాటికి **రూ. 4,82,957.55ps/- (నాలుగు లక్షల ఎనభై రెండువేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** మరియు 07-10-2023 నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, మడికొండ శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

హనుమకొండ జిల్లా, హనుమకొండ (వరంగల్ అర్బన్) మండలం, శాయంపేట్ గ్రామం వద్దగల సర్వే నం. 51/Aలో ఇం.నం. 23-6-30/1 కలిగిన 201 చ.గజాల విస్తీర్ణపు నివాస ఇల్లు కలిగిన ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: తూర్పు:** 15' అడుగుల లేన్, **పడమర:** పిండి స్వామి ఖాళీ ప్లాట్, **ఉత్తరం:** 6' అడుగుల లేన్, **దక్షిణం:** శ్రీ పి. లక్ష్మయ్య ఖాళీ ప్లాట్

**తేది: 12-12-2023**
**ప్రదేశం: వరంగల్**
**A/c No: 73134567588**
సం/-
**అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.**